::: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" :::

::: 4వ అఖండ పారాయణం – 03.12.2021 :::

::: కార్యక్రమ ప్రారంభంలో – శ్రీ ప్రయాగ రంగదాసు గారి కీర్తన :::

::: గానం : డా॥ కొమాండూరి వేంకట కృష్ణ బృందం, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల. :::

01. పల్లవి : రాముడుద్భవించినాడు రఘుకులంబున శ్రీ ।
రాముడుద్భవించినాడు రఘుకులంబున శ్రీ ॥ ॥ రాముడు ॥

02. అనుపల్లవి : తామసులను దునిమి దివిజ స్తోమంబున ।
క్షేమముకై కోమలి కౌసల్యకు శ్రీ ॥ ॥ రాముడు ॥

03. చరణం : తనరు చైత్ర శుద్ధ నవమి పునర్వసంబున ।
సరస కర్కాటక లగ్న మరయగ సురవరులెలమిని ।
కురియింపగ విరుల వాన ॥ ॥ రాముడు ॥

04. చరణం : దశరథుండు భూసురులకు ధనమొసంగగా ।
విసరె మలయ మారుతములు ।
దిశలెల్లను విశదములై వసుమతి దుర్భరము బాప ॥ ॥ రాముడు ॥

05. చరణం : ధరను గుడిమెళ్ళంక పురము అరసి బ్రోవగా ।
కరుణతో శ్రీ రంగదాసు ।
మొరలిడగను కరుణించియు వరమివ్వగ స్థిరుడై శ్రీ ॥ ॥ రాముడు ॥

- - -

::: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" :::

::: 4వ అఖండ పారాయణం – 03.12.2021 :::

::: కార్యక్రమం ముగింపులో – శ్రీ ప్రయాగ రంగదాసు గారి కీర్తన :::

::: గానం : పి. రాజమోహన్ – కె. ఉదయభాస్కర్ – కె. బాలాజీ బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు, తి.తి.దే. :::

01. పల్లవి : రామ రామ యనరాదా । రఘుపతి రక్షకుడని వినలేదా ।
కామజనకుని కథ విను వారికి కైవల్యంబే కాదా ॥ ॥ రామ ॥

02. చరణం : ఆపద్బాంధవుడగు శ్రీరాముని ఆరాధింపగ రాదా ।
పాపంబులు పరిహార మొనర్చెడి పరమాత్ముండే కాదా ॥ ॥ రామ ॥

03. చరణం : సారహీన సంసార భవాంబుధి సరగున దాటగ రాదా ।
నీరజాక్షుని నిరతము కనుగొని నిత్యానందమే కాదా ॥ ॥ రామ ॥

04. చరణం : వసుధను గుడి మెళ్ళంకను వెలసిన వర గోపాలుడె కాదా ।
పసివాడగు శ్రీ రంగదాసుని పాలించుట వినలేదా ॥ ॥ రామ ॥

- - -